అదనపు కలెక్టర్లకు అర్జీలు అందజేస్తున్న ప్రజలు

సారూ మా గోడు వినండి

ప్రజావాణికి విజ్ఞప్తుల వెల్లువ

పెద్దపల్లి, అక్టోబర్ 21(నమస్తే తెలంగాణ): సారూ మా గోడు వినండి.. మా సమస్యలు తీర్చండీ.. అంటూ ప్రజలు తమ సమస్యలు ఏకరువు పెడుతున్నారు. ఎన్నిసార్లు ప్రజావాణి కార్యక్రమాలకు వచ్చినా తమ సమస్యలు పరిష్కరాం కావడం లేదని బాధితులు వాపోతున్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ లకు విజ్ఞప్తులు అందజేశారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మొత్త 33దరఖాస్తులు వచ్చాయి.

కోడలు బువ్వ పెట్టడం లేదు..

మేం ప్రజావాణికి, పోలీసు స్టేషన్‌కు, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నాం. మా కొడుకు రెండేండ్ల కింద కాలం జేసిండు. అప్పటి నుంచి మా దగ్గర ఉన్న డబ్బులు, భూములు అన్ని మా కోడలు తన పేరు మీదికి చేసుకుంది. తన కొడుకులను తీసుకొని ఊరు వదిలిపెట్టి వెళ్లిపోయింది. మాకు బువ్వ పెట్టే టోళ్లు లేరు. మా నుంచి పోయిన భూములను ఇప్పించాలే. లేక పోతే కోడలుతో బువ్వ పెట్టించాలి.

బత్తుల లక్ష్మి-వెంకటి, ఓడేడు ,ముత్తారం మండలం

రైస్ మిల్లు నిర్మాణ పనులను నిలిపివేయాలి

మాది రామగిరి మండలం కల్వచర్ల. గ్రామంలో కృష్ణవేణి పాఠశాల సమీప కాలనీలో ఇండ్ల మధ్యలో కొత్తగా చేపడుతున్న రైస్ మిల్లు నిర్మాణాన్ని నిలిపివేయాలి. ఇక్కడ రైస్ మిల్లు నిర్మిస్తే కృష్ణవేణి పాఠశాలలో చదివే 500ల మంది వరకు విద్యార్థులు కాలుష్యం బారిన పడే ప్రమాదం ఉంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు రైస్ నిల్లు నిర్మాణానికి నిలిపి వేయించాలి

కల్వచర్ల గ్రామస్తులు

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

సుల్తానాబాద్ :ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మహిళా సంఘాల సభ్యులు

సుల్తానాబాద్, అక్టోబర్ 21 : మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయ వ్యాపార కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా క్యాంటీన్‌ను స్థానిక నేతలతో కలిసి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, ఐకేపీ బీపీఎం రజనీ, ఏపీఎం శ్రీనివాస్, గీత, నాయకులు మినుపాల ప్రకాష్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, చిలుక సతీశ్, గరిగే శ్రీనివాస్, జానీ, కుమార్ కిషోర్, అమిరిశెట్టి తిరుపతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కల్యాణి, శారద ఉన్నారు.

పెద్దపల్లి టౌన్, అక్టోబర్21: మెప్మా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మంజూరైన ఫుడ్ ట్రాలీ టిఫిన్ సెంటర్‌ను క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు. ఇక్కడ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కౌన్సిలర్ దేవనంది రమాదేవి, మెప్మా డీఎంసీ సతీశ్, ఏడీఎం మౌనిక, మెప్మా సీసీలు, టిఫిన్ సెంటర్ నిర్వాకురాలు కొలిపాక సరితా, మహిళా స్వశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కరాటేతో ఆత్మవిశ్వాసం

కోల్‌సిటీ, అక్టోబర్ 21: కరాటే విద్యతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ అన్నారు. గోదావరిఖని ఆర్‌సీవోఏ క్లబ్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి జిల్లా స్థాయి కరాటే పోటీలతో పాటు రాష్ట్ర స్థాయి టీంకు ఎంపిక పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ఏసీపీ చేతుల బంగారు, కాంస్య పతకాలు , మెడల్స్ అందజేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కో-ఆర్డినేటర్ తగరపు శంకర్ అధ్యక్షతన జరిగిన పోటీల్లో సింగరేణి ఎస్‌వో వీరారెడ్డి, ఎస్‌జీఎఫ్ పరిశీలకులు విజయ్, జావిద్, కరాటే మాస్టర్లు శ్రీనివాస్, శంకర్, నాగరాజు, భవాని, పరమేశ్వర్, యాదగిరి, రాజిరెడ్డి, సురభి వేణుగోపాల్, కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల నుంచి వందల సంఖ్యలో కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు.

కోమటి కుంట కబ్జా

జూలపల్లి, అక్టోబర్ 21 : వడ్కాపూర్ లోని కోమటి కుంటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. దాదాపు 18 ఏళ్ల నుంచి సర్వే నంబర్ 654లో 18 ఎకరాల స్థలాన్ని కొంత మంది వ్యక్తులు కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. రెండు వందల మంది ముదిరాజ్ కులస్తులు జీవనోపాధి కోల్పోతున్నారని వివరించారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. అధికారులు సమగ్ర విచారణ జరిని కుంటను పునర్నిర్మించి ఆదుకోవాలని కోరారు. సంఘం అధ్యక్షుడు కనకట్ల స్వామి, నాయకులు జెట్టి సతీశ్, తీగల రమేశ్, కనకట్ల శ్రీనివాస్, జెట్టి వెంకటేశ్, స్వామి, జెట్టి రాజయ్య పాల్గొన్నారు.

హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్‌కు సన్మానం

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్21: కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ వైస్ ఛాన్స్‌లర్ దండ రాజిరెడ్డిని హైదరాబాద్‌లో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు సోమవారం సన్మానించారు. కూనారం గ్రామానికి చెందిన రాజిరెడ్డి ఉద్యానవన శాఖలో సుదీర్ఘ కాలంగా ఎన్నో సేవలను అందించారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం వైస్ చాన్స్‌లర్ గా నియమించింది. బాధ్యతలు స్వీకరించిన రాజిరెడ్డిని సత్కరించారు. ఇక్కడ న్యాయవాది మారకిశోర్, నాయకులు ఉన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

సుల్తానాబాద్, అక్టోబర్ 21 : కార్డియాపల్మోనరీ రిస్పిటేషన్ (సీపీఆర్)పై అవగాహన పెంచుకోవాలని, గుండె పోటుకు గురైన ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, శ్రీవాణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ అన్నారు. శ్రీవాణి డిగ్రీ కళాశాలలో మెడికవర్ వైద్యశాల ఆధ్వర్యంలో సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 120 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. గుర్రం కిరణ్, బాలసాని శ్రీనివాస్, రోహిణి, కోట కరుణాకర్, బోంగోని హరీశ్ పాల్గొన్నారు.

పోలీస్ అమరులను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఫర్టిలైజర్ సిటీ : బహుమతి అందజేస్తున్న సీపీ, మంచిర్యాల జిల్లా కలెక్టర్

కమాన్‌పూర్ : సుభాన్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న పోలీసులు, కుటుంబ సభ్యులు

- రామగుండం సీపీ శ్రీనివాస్
- కమిషనరేట్‌లో పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవం

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 21: శాంతి భద్రతల పరిరక్షణకు పోరాడి అమరులైన పోలీసులను స్ఫూర్తిగా తీసుకోవాలని రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రామగుండం పోలీసు కమిషనరేట్‌లో నిర్వహించిన కార్యక్రమానికి సీపీ హాజరయ్యారు. అమరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని సీపీ, అడ్మిన్ డీసీపీ రాజు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ తో కలిసి అమరుల స్తూపంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ పోలీస్ అమరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ స్పెషల్ బ్రాంచీ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని,పెద్దపల్లి, మంచిర్యాల, జైపూర్ ఏసీపీలు ఎం రమేశ్, జీ కృష్ణ, ఆర్ ప్రకాశ్, వెంకటేశ్వర్లు, రామగుండం ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్‌రావు, సీఐలు, ఎస్ఐలు, రిజర్వుడ్ ఇన్‌స్పెక్టర్లు, రామగుండం పోలీసు సంఘం అధ్యక్షుడు బోర్ల కుంట పోచలింగం, ఎఒ అశోక్‌కుమార్, ఎఆర్ సివిల్, సిబ్బంది, అమరుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

మంథని, అక్టోబర్ 21: శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరుల త్యాగం మరువలేనిదని మంథని సీఐ రాజు అన్నారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవాన్ని సీఐ రాజు, ఎస్ఐ రమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళుర్పించారు. ఠాణా ఎదుట అమరుల స్థూపం వద్ద గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 21: గోదావరిఖని టూటౌన్ ఎదుట ఉన్న పోలీస్ అమరుడు కురుసం బాపు సమాధి వద్ద సీఐ ఎన్. ప్రసాద్ రావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సై అహ్మదుల్లా, సిబ్బంది ఓడేటి కృష్ణారెడ్డి, దాసరి ప్రవీణ్, చల్లూరి రాజయ్య, భార్గవ్,కనుకయ్య, రాంచందర్, వెంకటేశ్, మణి పాల్గొన్నారు. ఈవీఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షిర్కే బస్టాండ్ ఏరియాలో 20మంది యువకులు రక్తదానం చేశారు. ముందుగా అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఇరికి మహేశ్, మందల కిషన్ రెడ్డి, మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేశ్, అనుము రాములు, సారయ్యనాయక్, తిరుపతి రెడ్డి, ఆకుల శశి తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం,అక్టోబర్21: పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దొంగతుర్తిలో పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. మాజీ పోలీస్ పాలకుర్తి మల్లేశం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మల్లేశం తల్లి రాజమల్లమ్మను పోలీసులు సన్మానించారు. ఇక్కడ ఏఎస్ఐ ఎండీ రషీద్ అహ్మద్, పీసీలు, మల్లేశం కుటుంబ సభ్యులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్, అక్టోబర్ 21: శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా ఎస్ఐ ఎంఏ సుభాన్ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన మహనీయుడని ఎస్ఐ కే ప్రసాద్ అన్నారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమాన్‌పూర్ ఠాణా ఎదుట ఏర్పాటు చేసిన సుభాన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాలాజీ నాయక్, పోలీసు సిబ్బంది సుబాన్ కుటుంబ సభ్యులు ఇర్ఫాన్, అంజుమ్, అర్షియా, అఫ్రా ఉన్నారు.

పకడ్బందీ చర్యలు చేపట్టాలి

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 21: ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. చిన్నకల్వలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ కోయ సోమవారం తనిఖీ చేశారు. ధాన్య కొనుగోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సంబంధిత అధికారులు, సీఈవో రమేశ్ పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

పెద్దపల్లి, అక్టోబర్21: రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో పెద్దపల్లి సర్కిల్‌లోని నాలుగు మండలాల పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల అధికారులతో సమావేశమయ్యారు. పెద్దపల్లి సర్కిల్‌లో 101 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, డీఏవో దోమ ఆదిరెడ్డి, పీఏసీఎస్ సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, మానిటరింగ్ అధికారులు పాల్గొన్నారు.

కేశోరాంలో వారోత్సవాలు

పాలకుర్తి, అక్టోబర్21: కేశోరాం సిమెంట్ కర్మాగారంలో సున్నపురాయి భద్రతా వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. వారం పాటు కర్మాగారంలోని కార్మికులకు వివిధ కర్మాగారాల నుంచి వచ్చిన ఇన్‌స్పెక్షన్ బృందం సభ్యులు భద్రతా అంశాలపై సూచనలు సలహాలు ఇస్తారు. యాజమాన్యం కార్మికులకు భద్రతా నియమ, నిబంధనలపై పోటీలు నిర్వహిస్తున్నది. ఇక్కడ కాంట్రాక్టు కార్మికసంఘం అధ్యక్షుడు కౌశికహరి, ప్రధానకార్యదర్శి మాదాసు శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

యువకుడి అరెస్టు

మంథని, అక్టోబర్ 21: గంజాయి తీసుకుంటున్న యువకుడిని మంథని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోచమ్మవాడకు చెందిన కుడుదుల సూర్యవర్ధన్ స్థానిక బస్ డిపో ఏరియాలో అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించగా పట్టుకున్నారు. విద్యార్థిగా ఉన్న సూర్యవర్ధన్‌కు పరిచయస్తులైన తైడల సురేశ్, పెండ్యాల సునీల్, ఆసంపల్లి తరుణ్, లక్క రవివర్మ కొంతకాలంగా గంజాయికి అలవాటు పడి సేవిస్తున్నాడన్నారు. వీరంతా కలిసి డబ్బులు జమ చేసుకొని మహారాష్ట్రలోని చంద్రపూర్‌లో కార్తీక్ అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేశాడు. అతని నుంచి 90 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విధుల్లో చేరిన అధికారులు

కమాన్‌పూర్, అక్టోబర్ 21: కమాన్‌పూర్ సబ్ స్టేషన్‌లో ఏఈగా నాల అశోక్ కుమార్, సబ్ ఇంజనీర్‌గా శ్రావణ్‌కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్‌గా ఓ సత్యనారాయణ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఏఈ రాజేంద్ర కుమార్ పొత్కపల్లికి, సబ్ ఇంజనీర్ రవివర్మగోదావరిఖనికి, లైన్‌మెన్ మతీన్ ఎన్‌టీపీసీకి బదిలీ అయ్యారు. వీరి స్థానంలో నూతనంగా బాధ్యత ల్లో చేరిన అధికారులకు లైన్‌మెన్ ఓదెలు, నాగరాజు, శ్రీనివాస్, జలపతి, చంద్రమౌళి, ధరంసింగ్, వెంకట స్వామిలు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 21. భూపతిపూర్ శివారలోని ప్రధాన రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేటకు చెందిన తండ్రీకొడుకులు బైక్‌పై కరీంనగర్ నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా, భూపతిపూర్ వద్ద వెనుక నుంచి వస్తున్న గుర్తు తెలియని వీరిని ఢీకొంది. ఈ సంఘటనలో మధున్నయ్య, మహేశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు రాజు, అనంతరెడ్డి బాధితులను 108లో కరీంనగర్ దవాఖానకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విప్

జూలపల్లి, అక్టోబర్ 21 : రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నిర్వాహకులకు సూచించారు. పత్తిపాక సింగిల్ విండో ఆధ్వర్యంలో అబ్బాపూర్ రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానిన ప్రభుత్వ విప్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ప్రభుత్వ విప్‌ను సన్మానించారు. వన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తారురోడ్డు నుంచి సమ్మక్క-సారలమ్మ గద్దెల దాకా సీసీ రోడ్డు, తారురోడ్డు నుంచి పెర్కపల్లె దాకా మట్టి రోడ్డు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ధర్మారం ఏఎంసీ చైర్మన్ రూప్లానాయక్, వైస్ చైర్మన్ లింగయ్య, సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట రెడ్డి, వైస్ చైర్మన్ పసునూటి శ్రీనివాస్, ఏవో ప్రత్యూష, జూలపల్లి మాజీ జడ్పీటీసీ బొడ్డుల లక్ష్మణ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు దండె వెంకటేశం, డైరెక్టర్లు జంగం సతీశ్, బద్దం లింగారెడ్డి, కొండ సులోచన, నిమ్మ మల్లయ్య, బైర రాజమల్లు, నాయకులు కొమ్మ రాజేశం, జక్కని మల్లేశం, అడిశెర్ల రాజేశం పాల్గొన్నారు.

ధర్మారం,అక్టోబర్21: ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. నర్సింగాపూర్, పత్తిపాక, మల్లాపూర్, కమ్మర్‌ఖాన్‌పేట, కొత్తూరు, కటికెనపల్లి, ధర్మారంఏఎంసీ, నర్సింహులపల్లి, దొంగతుర్తి, రామయ్యపల్లి, రచ్చపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధర్మారంలోని పీఆర్ గెస్ట్‌హౌస్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఎంపీపీ కార్యాలయంలో 62 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కొత్తూరులో విప్ లక్ష్మణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లా నాయక్, వైస్ చైర్మన్ అరిగె లింగయ్యలను మాజీ ఎంపీటీసీ దంపతులు తాళ్లపల్లి భద్రమ్మ-లింగయ్య గజమాలతో సన్మానించారు. కార్యక్రమాల్లో పత్తిపాక ప్యాక్స్ చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు, తహసీల్దార్ ఎండీ ఆరిఫొద్దీన్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,ఎంపీవో రమేశ్, సెర్ప్ ఏపీఎం తులసీ మాత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి, కొడారి హన్మయ్య పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

మంథని, అక్టోబర్ 21: మంథని మండలానికి చేప పిల్లల పంపిణీ సందర్భంగా నాణ్యత లేని చిన్న సైజ్ చేప పిల్లలు పంపిణీ చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ కోరారు. హైదరాబాద్ లోని రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో ఫిషరిస్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌కు సోమవారం ఆయన ఫిర్యాదు చేశారు. మంథని కే8 సొసైటీకి సంబంధించిన నూతన సభ్యత్వాలను త్వరగా మాకు అందించాలని వినతి పత్రాన్ని అందించారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 21: మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో చిన్నకల్వలలో సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ మాట్లాడుతూ ప్రతీ గ్రామానికి ఉచిత న్యాయ సహాయం అందాలని, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేశ్, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఎరుకొండ రమేశ్, గ్రామ కార్యదర్శి రణధీర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 21 : రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన నవీన్‌కు రూ. 4లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం అందజేశారు. ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్న నవీన్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు రూ. 5లక్షల అవుతుందని వైద్యులు చెప్పడంతో రాష్ట్ర ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి తన గోడు వెళ్లబోసుకున్నాడు.

సివిల్ జడ్జిగా సూరజ్‌సింగ్

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 21: గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జిగా జీవన్ సూరజ్‌సింగ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. షాద్‌నగర్‌లో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసి ప్రమోషన్‌పై ఇక్కడికి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన సివిల్ జడ్జిని బార్ అసోసియేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన భృంగి శ్రీనివాసులు పెద్దపల్లికి బదిలీ అయ్యారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య

ముత్తారం, అక్టోబర్ 21: ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎంపీడీవో సురేశ్ అన్నారు. మండలంలోని కేజీబీవీ విద్యాలయాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు

మంథని రూరల్, అక్టోబర్21: విలోచవరంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని హై కోర్టు అడ్వకేట్ కొండ ఉమాశంకర్ పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

డిమాండ్లు నెరవేర్చాలి

కమాన్‌పూర్, అక్టోబర్ 21:తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య, ఉపాధ్యక్షుడు నూనె రాజేశం డిమాండ్ చేశారు. కమాన్‌పూర్‌లోని ఆదివరాహస్వామి క్షేత్రంలో సోమవారం తెలంగాణ ఉద్యమకారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యమంలో తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాలల ఐక్యతకు మహా పాదయాత్ర

పెద్దపల్లి టౌన్, అక్టోబర్21: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు ఐక్యం కావాలని కోరుతూ చేపట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని జై భీం సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షుడు కట్టెకొల మధు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద మాలల పాదయాత్ర పోస్టర్ విడుదల చేశారు. ఇక్కడ గీస రాజు, సాంబశివరావు, చందు, ప్రభాకర్, మహేందర్, లక్ష్మీ నారాయణ, రామ్మూర్తి కుమార్‌స్వామి, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

షీ టీంపై విద్యార్థులకు అవగాహన

కమాన్‌పూర్, అక్టోబర్ 21: షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ మల్లన్న ఆధ్వర్యంలో కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు షీ టీం సభ్యురాలు స్నేహలత అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ట్రినిటీ విద్యార్థులు

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 21 : ఇటీవల కరీంనగర్‌లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఫుట్‌బాల్, ఖోఖో పోటీల్లో పెద్దపల్లి ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ట్రినిటీ ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. ఖోఖో పోటీల్లో బాలికల (జూనియర్) విభాగంలో జే మనస్విని, ఎస్జీఎఫ్ అండర్-14 (బాలికల) విభాగంలో ఫుట్‌బాల్ పోటీల్లో ఎన్. మనస్విని, ఎన్. విశ్వజ్ఞ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు వచ్చే వారంలో మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్‌రెడ్డి విద్యార్థినులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.

బ్రిడ్జి నిర్మాణానికి రూ.80కోట్లు మంజూరు

ఓదెల, అక్టోబర్ 21: పెద్దపల్లి- కరీంనగర్ రెండు జిల్లాల వారధి నిర్మాణానికి రూ.80కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఓదెల మండలంలోని రూపునారాయణపేట- జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామాల మధ్యన మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మించడానికి ఎట్టకేలకు నిధ